క్లుప్తంగా

యోగివేమన వేడుకల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



కొత్తకోట రూరల్: ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట కమిటీ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలో ఈనెల 19న యోగివేమన భగవాన్ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడునని అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి వేమన భగవాన్ వేడుకల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి, ఆహ్వాన, కరపత్రికలను రాఘవేంద్ర కాలనీలో ఇంటింటికీ అందజేసి బొట్టు పెట్టి ఆహ్వానించారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం సభ్యులు బాలకృష్ణ పురుషోత్తంరెడ్డి, శేఖర్‌రెడ్డి, జాంగీర్, కృష్ణయ్య, మాసన్న, వేణుగోపాల్, హరీశ్, శివ, శంకరమ్మ, లయ, మంజుల తదితరులు ఉన్నారు.

కబడ్డీ క్రీడాకారులకు జెర్సీల పంపిణీ



అమరచింత: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ క్రీడను ప్రోత్సహిస్తున్న గ్రౌండ్ టీం సభ్యులకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ డ్రెస్ కోడ్ జెర్సీలను అందించారు. ఏళ్లుగా పట్టణానికి చెందిన కోచ్ జిలాని ఉదయం, సాయంత్రం చిన్నారులకు కబడ్డీలో శిక్షణ ఇస్తూ వారిని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అమరచింత నుంచి ఇతర ప్రాంతాలకు కబడ్డీ పోటీలో పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారులకు జెర్సీలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోసిరిగారి విష్ణు, ప్రకాశం, శ్యాం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సుబేదమ్మ (65) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జేఎస్ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జె సతీష్‌రాజు, కౌన్సిలర్ భరత్‌భూషణ్, ఎంబీ చర్చి చైర్మన్ కృపయ్య, పాస్టర్ నాగభూషణం, రమేష్, జయపాల్, మేస్త్రీ బాబు, కర్ణ కుమార్, క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు షిమియాసోన్, సంజీవ, రాజు, అశోక్ తదితరులు ఉన్నారు.

మందా జగన్నాథం మృతి తీరని లోటు



పెబ్బేరు రూరల్: నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ డాక్టర్ మందా జగన్నాథం అనారోగ్యంతో మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని బీఆర్‌ఎస్ నాయకులు వాపోయారు. సోమవారం పట్టణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో పాటు రాష్ట్రంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి మందా జగన్నాథం ఎనలేని కృషి చేశారని, వారి అకాల మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటన్నారు. కార్యక్రమంలో వనం రాములు, దిలీప్‌రెడ్డి, కర్రెస్వామి, ఎల్లయ్య, గోపిబాబు, విశ్వరూపం, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, సాయినాథ్, రమేష్, బాలస్వామి, సందీప్, వెంకటయ్య ఉన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణంపై హర్షం



వీపనగండ్ల: మండలంలోని కల్వరాల గ్రామం నుంచి జమ్మాపూర్ వరకు బీటీ రోడ్డు పనులు పూర్తవుతుండడంతో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామం నుంచి వనపర్తి పట్టణానికి వెళ్లేందుకు అనువుగా ఉండే ఈ రోడ్డును పూర్తి చేయించాలని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరగా.. స్పందించిన ఆయన పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రోడ్డు నిర్మాణంతో రైతులకు, గ్రామస్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వెంకటరాజయ్య, చక్ర వెంకటేష్, రమేష్‌గౌడ్ తదితరులు అన్నారు.



మదనాపురంలో..



ముగ్గులను పరిశీలిస్తున్న సింగిరెడ్డి వాసంతి



పాన్‌గల్‌లో..

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

సాక్షి, నెట్‌వర్క్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గులు వేయడం సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం అని బీఆర్‌ఎస్ మహిళ నాయకురాలు సింగిరెడ్డి వాసంతి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లావ్యాప్తంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

● వనపర్తి మండలంలోని మెట్టుపల్లి (రంగంగడ్డ)లో కౌన్సిలర్ కంచె రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు బీఆర్‌ఎస్ మహిళ నాయకురాలు సింగిరెడ్డి వాసంతి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముగ్గులను పరిశీలించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు రమేష్‌గౌడ్, వాకిటి శ్రీధర్, నందిమళ్ల అశోక్, శారద, కవితానాయక్, శివ, లక్ష్మణ్, సూగూరు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

● పెబ్బేరులోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో యూత్ కాంగ్రెస్, కాలనీ యువకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు సాయిరెడ్డి తెలిపారు. మొదటి బహుమతి గెలిచిన జ్యోతి శరణ్యకు రంగం నరసింహ, రెండో బహుమతి గాయత్రి రాజేష్, మూడో స్థానంలో నిలిచిన లక్ష్మికి జైకిసాన్ ఫర్టిలైజర్ వారు బహుమతులు అందజేశారు.



పెబ్బేరులో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న కాలనీ వాసులు

● మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, తిర్మలాయపల్లి, దంతనూరు, గోపన్‌పేట, గోవిందహల్లి తదితర గ్రామాల్లో మహిళలు ముగ్గులు వేసి సంబురాలు చేసుకున్నారు. కొన్నూరులో గ్రామ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. విజేతగా నిలిచిన సుప్రజకు రూ.2,016 లను బహుమతిగా అందజేశారు.

● గోపాల్‌పేట మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో యశశ్రీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ, పద్మావతి గార్డెన్స్, శివప్రసాద్ వారి సమక్షంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో మొత్తం 43 జంటలు పాల్గొని ముగ్గులు వేయగా మొదటి బహుమతి శ్రీలత, అరుణ, రెండో బహుమతి మానస, స్వప్న, మూడో బహుమతి ఇందు సాధించారు. మొదటి బహుమతి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యజమాని సరిత, రెండో బహుమతి పద్మావతి గార్డెన్ యజమాని ప్రకాశ్, మూడో బహుమతి శివప్రసాద్ అందించారు. మిగతా నలభై మందిలో ఇరవై మందికి యశశ్రీ ఇండెన్ గ్యాస్, పద్మావతి గార్డెన్స్‌వారు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ఆంజనేయులు, శ్రీరాములు, మహిళలు పాల్గొన్నారు.



గోపాల్‌పేటలో..



వనపర్తిలో చిన్నారుల నృత్యాలు



కొన్నూరులో బహుమతి అందుకుంటున్న సుప్రజ



పామిరెడ్డిపల్లిలో..

అయ్యప్ప నిత్యాన్నదానానికి రూ.25,116 విరాళం

కొత్తకోట: పట్టణంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో పదకొండు ఏళ్లుగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి అమ్మపల్లి వాస్తవ్యులు ప్రముఖ కాంట్రాక్టర్ గత్వ శారద, సత్యారెడ్డి దంపతులు రూ.25,116లు విరాళం అందించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు గురుస్వామి ధూపం నాగరాజు, సత్యం సాగర్, లక్ష్మీనారాయణయాదవ్ కు చెక్కును అందజేశారన్నారు.

నేడు మంత్రి జూపల్లి రాక

వీపనగండ్ల: మండలంలోని సంగినేనిపల్లి సమీపంలోని గుట్టల్లో వెలిసిన లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో నిర్వహించనున్న ఉత్సవాలకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతారని మాజీ ఎంపీటీసీలు ఇంద్రకంటి వెంకటేష్, జయమ్మ, ధనుంజయ, మాజీ సర్పంచ్ పందెం విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, చిన్నారెడ్డి, మోహన్, రామస్వామి, లక్ష్మయ్యయాదవ్ తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొనే వేలాది మంది భక్తుల కోసం మంత్రి జూపల్లి సహకారంతో బీటీ, సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు భక్తులకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. గ్రామంలోని మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

కోడి పందేలు ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

వనపర్తి రూరల్: మండలంలోని ఎద్దులగేరి గ్రామ శివారులో కోడి పందేలు ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వనపర్తి రూరల్ ఎస్ఐ జలంధర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి మండలంలోని ఎద్దులగేరి శివారులోని బాషా వ్యవసాయ పొలం వద్ద ఆరుగురు కోడి పందేలు ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకొని, నాలుగు బైకులు, ఐదు సెల్‌ఫోన్లు, నాలుగు కోడి పుంజులు, రూ.7,350 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

'ఖిల్లా'లో ఆంజనేయస్వామి నామస్మరణ

- బెన్నగేరి ఆంజనేయస్వామి ఆలయం వద్ద కనులపండువగా ఇరుముడి
- స్వామివారి ఉత్సవ విగ్రహం, ఉద్దాలతో గుట్టపైకి చేరుకున్న మాలధారులు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని ఖిల్లాగట్టు వీరాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆంజనేయ మాలధారుల ఇరుముడి, ఉత్సవ విగ్రహం, ఉద్దాల ఊరేగింపుతో మండల కేంద్రం ఆంజనేయస్వామి నామస్మరణతో మార్మోగింది. సోమవారం ఉదయం స్వామి వారి సుప్రభాతసేవతో ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయం వద్ద స్వామివారికి పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామావళి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా మాలధారులకు ఇరుముడి పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం మాలధారులు ఇరుముడితో గుట్టపైకి చేరుకున్నారు.



ఇరుముడితో మాలధారులు

కల్యాణం.. కమనీయం

వనపర్తి రూరల్: మండలంలోని చిమనగుంటపల్లి శివారులో గల లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణోత్సవాన్ని సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణయ్యచారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు పట్టువస్త్రాలతో అలంకరించి వేద పండితుల మంత్రోచ్చరణలతో స్వామివారికి కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ప్రత్యేక పూజలు

గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని కేశంపేట వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస వ్రత ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయంలో గోదా రంగనాథ స్వామివారి కల్యాణం జరిపించారు. కార్యక్రమానికి అర్చకులు ఆగమము గోపాలాచార్యులు, తిరునగరి రాఘవేంద్రాచార్యులు, వకోలాభరణం శ్రీనివాసాచార్యులు, తిరునాగరి సత్యనారాయణచార్యులు తదితరులు పాల్గొన్నారు.



చెడును విడనాడి మంచిని అలవరుచుకోవాలి



కొత్తకోటలో ఛత్రపతి వాకింగ్ క్లబ్ సభ్యులు

కొత్తకోట: పట్టణ కేంద్రానికి చెందిన ఆరోగ్య వాకింగ్ క్లబ్ వాకర్స్ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజామున మైదానంలో భోగి మంటలు వేసుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వాకింగ్ క్లబ్ నిర్వాహకులు పి.శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ భోగి మంటలు వేసుకోవడం వల్ల మానవుల్లోని క్రోధం, కల్మషాలను త్యగించేందుకు ప్రతీకగా భోగి మంటలు వేస్తారన్నారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, నరేష్, రవి, గోపి, ఎల్లయ్య, శ్రీను, బాలకృష్ణ, కృష్ణ, విజయ్, రామకృష్ణ, ఆంజనేయులు, రమేష్, రాకేష్, ఊషన్న, లక్ష్మీకాంత్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: భోగి పండుగ సంబురాలను మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలంలోని మేడపల్లి, జూరాల, గుంటిపల్లి, మూలమళ్ల గ్రామాల్లో గ్రామ పెద్దలు కబడ్డీ, క్రికెట్, ఖోఖో క్రీడా పోటీలు నిర్వహించారు.

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం భోగి పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలు, యువకులు ఆదివారం తెల్లవారుజామున భోగి మంటలను వేశారు. మహిళలు రంగురంగుల ముగ్గులను వేసి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



వీపనగండ్లలో..



ఆత్మకూర్‌లో భోగి మంటలు వేసిన మాలధారులు

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

సాక్షి, నెట్‌వర్క్: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, పండుగ సమయంలో క్రీడా పోటీలతో గ్రామాల్లో మరింత శోభ ఉంటుందని ఎస్ఐలు సురేష్, రాణి, సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి, పోటీల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను పట్టించుకోకుండా ఆటను ఆస్వాదించాలని సూచించారు.



పర్వతాపురంలో విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి

● ఖిల్లాఘనపురం మండలంలోని పర్వతాపురంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో విన్నర్‌గా నిలిచిన నాగవరం జట్టుకు రూ.15 వేలు, రన్నర్‌గా నిలిచిన పర్వతాపురం జట్టుకు రూ.10 వేల నగదు బహుమతితో పాటుగా షీల్డ్‌లను దాతలు మధుసూదన్‌రెడ్డి, సాయిచరణ్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి అందించారు.

● అమరచింత మండలంలోని సింగంపేటలో సోమవారం క్రికెట్ పోటీలను ఎస్ఐ సురేష్ ప్రారంభించారు. మొదటి బహుమతిగా మాజీ సర్పంచ్ క్రీ.శే. కురుమన్న జ్ఞాపకార్థం చింతమ్మ రూ.8 వేలు, రెండో బహుమతికి రాజ్‌కుమార్ రూ.6వేలు, మూడో బహుమతిని వడ్డె శ్రీనివాసులు రూ.4వేలు, నాల్గో బహుమతిగా కృష్ణకుమార్ రూ.2,500 నగదును అందిస్తున్నారని నిర్వాహకులు నారాయణ, రవికుమార్ తెలిపారు.

● వీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరిలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలను ఎస్ఐ కె రాణి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, నాయకులు మహబూస్‌సాని, ముంత వెంకటస్వామి, రవిప్రసాద్, ఖాజా ఉస్సేన్, పెద్ద ఖాజ, మద్దిలేటీ, మౌలాలీ ఉన్నారు.



గోవర్ధనగిరిలో..

● వీపనగండ్ల మండలంలోని సంగినేనిపల్లిలో ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్–4 క్రికెట్ పోటీలను ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మౌలాలీ, పందెం విజయ్‌భాస్కర్‌రెడ్డి, రాంరెడ్డి, ధనుంజయ, మోహన్, రామన్‌గౌడ్, రాముడు, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

● పాన్‌గల్ మండలంలోని గోప్లాపూర్‌లో బొమ్మ రమేష్ జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలు ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.5,016, రెండో బహుమతి రూ.2,016 అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరికుమార్, మహబూబ్‌అలి, ఆంజనేయులు, రాజు, బషీరుద్దీన్ ,నరేష్, వేణు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

● పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లిలో పీపీఎల్–6 పోటీలు కొనసాగుతున్నాయి. పోటీల్లో 15 జట్లు పాల్గొనగా.. విజేతలకు మొదటి బహుమతి టీఎమ్మార్ యువసేన తరఫున రూ.10వేలు, రెండో బహుమతిని సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి రూ.5వేలు, మూడో బహుమతిని మహానంది రూ.3వేలు, నాల్గో బహుమతిని దత్తాత్రేయరెడ్డి రూ.2వేలు అందిస్తారని నిర్వాహకులు తెలిపారు.

● గోపాల్‌పేట మండలంలోని హనుమాండ్లగడ్డ ప్రీమియర్ లీగ్ సోమవారంతో ముగిసింది. విజేతగా బెంగాల్‌టైగర్స్ టీం నిలవగా.. హనుమాండ్లగడ్డ లయన్స్ టీం రెండో స్థానంలో నిలిచింది. మొదటి బహుమతి గెలుపొందిన జట్టుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి పంపిన రూ.15వేల నగదును కాంగ్రెస్ నాయకులు అందించారు. రెండో బహుమతిని మండల కేంద్రానికి చెందిన రాజేష్‌గౌడ్ రూ.పది వేలు అందించారు. కార్యక్రమంలో నాయకులు శివన్న, వెంకటేష్, బాలయ్య, వెంకటయ్య, శరత్‌కుమార్, శేఖర్, ఆంజనేయులు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



గోపాల్‌పేటలో..



గోప్లాపూర్‌లో..



సింగంపేటలో

'వనపర్తి అభివృద్ధికి సహకరిస్తా'

వనపర్తి టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి సోమవారం వనపర్తిలో సందడి చేశారు. రాజమహల్‌ను సందర్శించిన ఆయన కట్టడాలను పరిశీలించడంతో పాటు కోట వైభవాన్ని కుటుంబ సభ్యులకు వివరించారు. వనపర్తితో ఉన్న అనుబంధం కారణంగా ఈ ప్రాంతంపై ప్రేమ ఉందని, అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాలిటెక్నిక్ ఆవరణలో జరుగుతున్న క్రికెట్ పోటీలను సందర్శించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, యాపర్ల రాంరెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి మిత్రులు ఆయనను కలిసి సరదాగా ముచ్చటించారు. అంతకు ముందు రాజనగరంలోని రామకృష్ణేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



రాజమహల్‌ను సందర్శిస్తున్న ఎనుముల తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు

16న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు

కోడేరు: సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో 16న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు చామంతి రాజు, సొప్పరి తిరుపతయ్యలు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.80వేలు, ద్వితీయ బహుమతి రూ.60వేలు, తృతీయ బహుమతి రూ.50వేలు, 4వ బహుమతి రూ.40వేలు, 5వ బహుమతి రూ. 30వేలు, 6వ బహుమతి రూ.20వేలు, 7వ బహుమతి రూ.15వేలు, 8వ బహుమతి రూ.10వేలు, 9వ బహుమతి రూ.5వేలతో పాటు షీల్డు అందజేయనున్నట్లు తెలిపారు. బండలాగుడు పోటీలో అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

గడ్డివాములు దగ్ధం



ఉండవెల్లి: మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలోని వడ్డోస్ గుంత సమీపంలో పశువుల కోసం కల్లెందొడ్డిలో నిల్వ చేసిన గడ్డివాములను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున మూడుచోట్ల ఉన్న గడ్డివామును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో దట్టమైన పొగలు రావడంతో చూసిన యువకులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. దీంతో రూ.లక్ష విలువైన గడ్డి కాలిపోయిందని పాడి రైతులు కురుమూర్తి, స్వాములు తెలిపారు. మంటలను అదుపు చేయడంలో అగ్నిమాపక సిబ్బంది కురుమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.